ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. ప్రధాన కూడళ్లలో, చెరువులు, కుంటల వద్ద బతుకమ్మలను ఉంచి ఆడిపాడారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేటలోని సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దంపతులు, కుమారుడు


సూర్యాపేటలో సద్దుల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


తిమ్మాపురంలో బతుకమ్మలతో యువతులు


తుంగతుర్తి : తూర్పుగూడెంలో..


సూర్యాపేటలో రైతు బజార్ వద్ద..


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..


సూర్యాపేటలో వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద..


అర్వపల్లి : కుంచమర్తిలో..


పెన్‌పహాడ్ : అనంతారంలో..


తుంగతుర్తి : అన్నారంలో..


తుంగతుర్తి : కొత్తగూడెంలో..


తిరుమలగిరిలో..


తిరుమలగిరిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చివ్వెంలలో బతుకమ్మలతో మహిళలు


నూతనకల్‌లో..


నాగారం : డి.కొత్తపల్లిలో..


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..


సూర్యాపేటలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు


నాగారంలో..


నాగారం : మాచిరెడ్డిపల్లిలో..


సూర్యాపేటలోని విద్యానగర్‌లో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు


ఆత్మకూరులో చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మద్దిరాల : కుక్కడంలో..


నూతనకల్ : చిల్పకుంట్లలో..

క్లుప్తంగా

శానిటరీ వస్తువుల పంపిణీ


జీపీ కార్మికులకు పారిశుద్ధ్య వస్తువులను అందజేస్తున్న డీటీ షాహిన్‌బేగం

నాగారం : నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దార్ షాహిన్ బేగం గురువారం సబ్బులు, శానిటరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో శుక్రవారం నిర్వహించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. కార్యక్రమానికి స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే మందుల సామేల్, పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, సుంకరి జనార్దన్, కందుకూరి అంబేద్కర్, జమ్మిలాల్, పాలెపు చంద్రశేఖర్, బత్తుల శ్రీనివాస్, జితేందర్, రాములు పాల్గొన్నారు.

కులాల వారీగా జనగణన జరపాలి


మాట్లాడుతున్న లింగంపల్లి భద్రయ్య

సూర్యాపేటటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాల వారీగా జనగణన జరపాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సామాజిక అధ్యయన వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారంగా ఆయా కులాలకు సముచిత స్థానం తగ్గాలంటే కచ్చితమైన చట్టబద్ధమైన లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య, సభ్యులు ఆనంద్ భాస్కర్, సీహెచ్.వెంకటయ్య, బి.దేవేందర్, డి. వెంకన్న, నారబోయిన వెంకట్ యాదవ్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్‌ల పరిశీలన


బతుకమ్మ ఘాట్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఆత్మకూర్(ఎస్) : మండలపరిధిలోని పలు గ్రామాల్లో బతుకమ్మ ఘాట్‌లను గురువారం ఎంపీడీఓ ఎండీ హసీం పరిశీలించారు. మహిళలు బతుకమ్మ ఆడేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీఓ బీసు రాజేష్‌నాయక్, ఏపీఓ ఈశ్వర్ పాల్గొన్నారు.

డీఎస్సీ విజేతకు సన్మానం

ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్‌కు చెందిన గోలి సురేష్ డీఎస్సీలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించడంతో గురువారం ఆయనను మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గంపల కృపాకర్, గంపల నారాయణ, పురం జాన్, గంపల కరుణాకర్, రజిత, పవన్, సురేష్ పాల్గొన్నారు.


సన్మానిస్తున్న మనం ఫౌండేషన్ సభ్యులు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


అర్వపల్లి : మాట్లాడుతున్న సీఐ రఘువీర్‌రెడ్డి


నాగారం : మాట్లాడుతున్న ఎస్‌ఐ ఐలయ్య

అర్వపల్లి : దసరా వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. దసరా వేడుకల నిర్వహణపై జాజిరెడ్డిగూడెంలో గ్రామస్తులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ సీహెచ్.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ పిట్టల రవి పాల్గొన్నారు.

నాగారం : దసరా ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నాగారం ఎస్‌ఐ ఎం.ఐలయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ఈటూరు, వర్ధమానుకోట గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామస్తులు, నాయకులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం కళాజాతా

అర్వపల్లి : ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కోరారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని గన్నెనాయక్‌తండాలో సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం తదితర అంశాలను వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారథి కళాకారుల జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, ఎం. శంకర్, గడ్డం ఉదయ్, పి. శ్రీకాంత్, మేడిపల్లి వేణు, పి. ఉపేందర్, మంజుల, రాధ, స్రవంతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుంగతుర్తిలో ఏర్పాటు చేయాలి


తుంగతుర్తిలో మోకాళ్లపై నడుస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తుంగతుర్తి : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై మోకాళ్లపై నడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తిరుమలగిరి మండల పరిధి లోని తొండ గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ల రవికుమార్, మట్టపల్లి వెంకట్, మట్టపల్లి శ్రీశైలం, మల్లేష్, మధు, శ్రీకాంత్, వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, రాజశేఖర్, అనిల్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం


క్రీడాకారులకు షీల్డు అందజేస్తున్న ఎస్‌ఐ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు గురువారం ముగిసాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతి జాజిరెడ్డిగూడెం, ద్వితీయ బహుమతి లోయపల్లి, తృతీయ బహుమతి పర్సాయపల్లి, చతుర్థ బహుమతి జాజిరెడ్డిగూడెం బీ–టీం జట్లు గెలుపొందాయి. విజేతలకు ఎస్‌ఐ సీహెచ్. బాలకృష్ణ నగదు బహుమతులు, షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బింగి కృష్ణమూర్తి, ఎల్లంల కొమిరెల్లి, సుతారపు అనిల్‌కుమార్, జి.అక్కులు, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, కుంభం సత్తయ్య, బోయపల్లి వీరయ్య, మేకల సత్యనారాయణ, శ్రీశైలం, నాగరాజు, సోమయ్య, సోమలింగం, బన్ని, రాజ్‌కుమార్, గణేష్, నరేష్, నవీన్, లోకేష్, పీడీలు మల్లేష్, సైదులు, సోమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్యంతో సమస్య పరిష్కారం

పెన్‌పహాడ్ : వైద్యంతో మానసిక సమస్య పరిష్కారం అవుతుందని మానసిక వైద్య నిపుణురాలు స్రవంతి అన్నారు. గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్‌రాజు, జానకమ్మ, ఎల్‌టీ రాజు, చంద్రలీల, సుజాత, దుర్గాభవాని, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సంతాప సభ

నాగారం : పసునూర్ గ్రామ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కార్యదర్శి గుమ్మడోజు నారాయణ సంతాప సభను గురువారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు వేర్పుల లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, నర్సయ్య, పరశురాం పాల్గొన్నారు.

దుర్గామాత వద్ద పూజలు.. అన్నదానాలు


అర్వపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాల వద్ద భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారు కనకదుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చింది.

– సాక్షి నెట్‌వర్క్


తిరుమలగిరిలో..


మద్దిరాల : కుక్కడంలో పూజలు..


నాగారం : మాచిరెడ్డిపల్లిలో అన్నదానం..

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

తుంగతుర్తి : మంచతండా గ్రామపంచాయతీ ఆవాసం సీతారాంతండాలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సొంత నిధులతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను మాజీ ఎంపీపీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారదమాన్‌సింగ్ నాయక్, లకావత్ రాములు, భిక్షం, రవి, గణేష్, నవీన్, లింగ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి ఆలయంలో పూజలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. పూజల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పాపయ్యగౌడ్ పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డి మృతి బాధాకరం

నూతనకల్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాబాది వాసుదేవరెడ్డి తండ్రి సాబాది వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. గురువారం వెంకట్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇసుక డంప్ సీజ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన సుంకరి సంజీవ, భూక్య టీకంనాయక్‌లు తమ వ్యవసాయ భూమిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను రెవెన్యూ, పోలీసు అధికారులు గురువారం సీజ్ చేశారు. ఆర్ఐ రంజిత్‌రెడ్డి పంచనామా నిర్వహించి ఫిర్యాదు చేయడంతో సంజీవ, టీకంనాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవీందర్ తెలిపారు.